నాలుగు డీఏలు చెల్లించాలి: టీపీటీఎఫ్

హైదరాబాద్, సెప్టెంబర్ 20(నమస్తే తెలంగాణ): ఉద్యోగులకు ప్రభుత్వం బకాయిపడ్డ 4 పెండింగ్ డీఏలను విడుదల చేయాలని టీపీటీఎఫ్ ప్రభుత్వాన్ని కోరింది. ప్రభుత్వం ఏర్పడి 10నెలలు పూర్తయినా డీఏలను ప్రకటించకపోవడం విడ్డూరమని, కనీసం శుక్రవారం మంత్రివర్గ సమావేశంలో రెండు డీఏలు ప్రకటిస్తారని ఆశించినా నిరాశే మిగిలిందని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వై అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పీ నాగిరెడ్డి ప్రకటనలో అభిప్రాయపడ్డారు.

అప్పీళ్లను ప్రకటించాలి: యూఎస్‌పీఎస్సీ

టీచర్ల బదిలీలు, పదోన్నతుల అప్పీళ్లను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీఎస్సీ) ప్రభుత్వాన్ని కోరింది. బదిలీల ప్రక్రియ ముగిసి 80 రోజులు గడుస్తున్నా ఇంతవరకు అప్పీళ్లను పరిష్కరించకపోవడం విడ్డూరమని పేర్కొంది. రెండువారాల్లో పరిష్కరిస్తామని ఇంతవరకు పట్టించుకోకపోవడంపై యూఎస్‌పీఎస్సీ నేతలు విస్మయం వ్యక్తంచేశారు. బదిలీలు, పదోన్నతుల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'ప్రజావాణి'కి 401 అర్జీలు

హైదరాబాద్, సెప్టెంబర్20 (నమస్తే తెలంగాణ): జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణికి 401 అర్జీలు వచ్చాయి. ప్రజల నుంచి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జీ చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేకాధికారి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూకు 116, విద్యుత్, సింగరేణికి 51, ఎస్సీ సంక్షేమ శాఖకు 46, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు 45, హోంశాఖకు 28, ఇతర శాఖలకు 115 వినతులు వచ్చినట్టు ప్రత్యేకాధికారి వెల్లడించారు.

సన్న బియ్యాన్ని సమకూర్చేదెలా?

- అధికారులకు సవాలుగా మారిన సేకరణ
- రేషన్ కార్డుదారులకు ఏటా 24 లక్షల టన్నుల బియ్యం
- అందుకు 36 లక్షల టన్నుల సన్న ధాన్యం అవసరం
- రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యేదే 35-40 లక్షల టన్నులు
- అందులో అధిక భాగం బహిరంగ మార్కెట్లో విక్రయం
- మిగిలిన కొద్ది ధాన్యంతో సన్న బియ్యం పంపిణీ ఎలా సాధ్యం?
- ఈ సీజన్ ధాన్యం జనవరి నాటికి అందడం కష్టమే
- ఫిబ్రవరి వరకు కొనసాగనున్న కొనుగోళ్ల ప్రక్రియ

హైదరాబాద్, సెప్టెంబర్ 20(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకు జనవరి నుంచి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటించడంతో ఆ బియ్యాన్ని సమకూర్చడంపై పౌరసరఫరాల శాఖ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. రాష్ట్రంలో రేషన్ బియ్యం పంపిణీకి ఏటా 24 లక్షల టన్నుల బియ్యం అవసరమవుతాయి. ఇంత భారీ మొత్తంలో సన్న బియ్యం సేకరించడం ఇప్పుడు అధికారులకు సవాలుగా మారింది. ఈ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ అక్టోబర్ చివర్లో మొదలై ఫిబ్రవరి వరకు కొనసాగనున్నది. దీంతో జనవరి నాటికి సన్న బియ్యం అందడం కష్టమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏప్రిల్, మే నెలకు గానీ ఈ బియ్యం అందుబాటులోకి రావని అధికారులు చెప్తున్నారు. అప్పటివరకు అవసరమైన బియ్యాన్ని ఏ విధంగా సమకూర్చాలన్నదానిపై తర్జన భర్జన పడుతున్నారు. రాష్ట్రంలో ఏటా 24 లక్షల టన్నుల సన్న బియ్యం సేకరణకు దాదాపు 36 లక్షల టన్నుల సన్న ధాన్యం అవసరమవుతుందని సివిల్ సప్లై అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో ఇంత భారీ మొత్తంలో సన్న ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వస్తుందా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఏటా రెండు సీజన్లలో కలిపి గరిష్ఠంగా 35-40 లక్షల టన్నుల సన్న ధాన్యం మాత్రమే ఉత్పత్తి అవుతున్నది. ఇందులో అధిక భాగాన్ని రైతులు బహిరంగ మార్కెట్‌లో విక్రయించి, మిగిలిన ధాన్యాన్ని తమ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు మహా అయితే 3-5 లక్షల టన్నుల సన్న ధాన్యం మాత్రమే వస్తున్నట్టు అధికారులు చెప్తున్నారు. ప్రస్తుత సీజన్ నుంచి ప్రభుత్వం సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వనున్నట్టు ప్రకటించినందున ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు అదనంగా మరో 10-15 లక్షల టన్నుల సన్న ధాన్యం వచ్చే అవకాశం ఉన్నది. ఈ లెక్కన రేషన్ కార్డుదారులకు పంపిణీ చేసేందుకు ఇంకా 15-20 లక్షల టన్నుల సన్న ధాన్యం తక్కువవుతుంది. ఇంత మొత్తాన్ని టెండర్ల ద్వారా కొనుగోలు చేస్తే పౌరసరఫరాల శాఖపై ఆర్థిక భారం పడుతుంది. సమస్యను ఎలా పరిష్కరించాలి? లోటును ఎలా పూడ్చాలని అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

తెలంగాణపై కేంద్రం వివక్ష

రాష్ట్రానికి గ్రాంట్ల విడుదలలో రిక్తహస్తం

- పన్నుల్లో న్యాయంగా రావాల్సిన వాటాల్లోనూ ఏటా మొండిచెయ్యి
- తొమ్మిదేండ్లుగా ఇదే వైఖరి
- బీజేపీ పాలిత రాష్ట్రాలకు నిధుల వరద

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ): తెలంగాణపై కేంద్ర[illegible] వివక్ష చూపిస్తున్నది. రెవెన్యూ [illegible]డుల్లో భాగంగా రాష్ట్రానికి కేం[illegible] నుంచి రావాల్సిన గ్రాంట్లు, పన్[illegible] వాటా పరిమాణం అంతకం[illegible] తగ్గుతుండటమే దీనికి నిదర్శన[illegible] 2014-15 ఆర్థిక సంవత్స[illegible]రంలో తెలంగాణ మొత్తం[illegible] రెవెన్యూ రాబడుల పరిమాణం[illegible] రూ.51,041 కోట్లుగా నమో[illegible]దైంది. ఇందులో పన్నుల్లో[illegible] వాటా, గ్రాంట్లు తదితరాలు కలుపుకొని[illegible] కేంద్రం నుంచి తెలంగాణకు 29.98% మె[illegible] (రూ.15,306 కోట్లు) [illegible]



[illegible]ఎస్ పాలనలో తెలంగాణ ఆర్థిక పురోగతి సాధించడంతో 2022-23 నాటికి రాష్ట్ర రెవెన్యూ రాబడుల మొత్తం రూ.1,59,350 [illegible]కు చేరింది. ఇందులో కేంద్రం [illegible]చి వచ్చిన నిధుల వాటా 61% (రూ.32,847 కోట్లు) [illegible]త్రమే. కేసీఆర్ ప్రభుత్వ పాల[illegible]లో తొమ్మిదేండ్లలో ఒకవైపు [illegible]ంగాణ స్వశక్తితో ఆదాయవృ[illegible] నమోదుచేస్తుంటే, కేంద్రం [illegible]ంచి రాష్ట్రానికి న్యాయబ[illegible]ంగా రావాల్సిన వాటా [illegible]త్రం అంతకంతకూ తగ్గిపోతు[illegible]మ్మిదేండ్ల వ్యవధిలోనే 31.25% మేర నిధులకు కేంద్రం కోత విధించడంపై తెలంగాణవాదులు మండిపడుతున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి రూ.41,259 కోట్లు గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో అందుతుందని బడ్జెట్‌లో అంచనా వేసిన రాష్ట్ర ఆర్థికశాఖ చివరికి రూ.4,532 కోట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇది బడ్జెట్ అంచనాల్లో 11% మాత్రమే. ఇప్పటికే కేంద్ర పన్నుల్లో వాటాలు ఇవ్వక రాష్ట్రాన్ని ఇబ్బంది పెడుతున్న కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం గ్రాంట్ల విషయంలోనూ కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తెలంగాణ రెవెన్యూ రాబడుల్లో కేంద్రం వాటాలో తగ్గుదల ఇలా..

ఆర్థిక సంవత్సరం	కేంద్రం వాటా
2014-15	29.98
2015-16	28.56
2016-17	29.73
2017-18	25.69
2018-19	26
2019-20	26.9
2020-21	27.9
2021-22	21.44
2022-23	20.61

(ఆధారం: రాష్ట్ర బడ్జెట్, ఆర్బీఐ గణాంకాలు)

2023-24 ఆర్థిక సంవత్సరంలో ఒక్కో రాష్ట్రం నుంచి ఒక్కో రూపాయి చొప్పున రాబడి వస్తే.. తిరిగి ఏ రాష్ట్రానికి కేంద్రం ఎంత ఇస్తున్నదంటే?

రాష్ట్రం	చెల్లింపులు(రూ.ల్లో)
బీహార్	7.26
ఉత్తరప్రదేశ్	2.49
మధ్యప్రదేశ్	2.09
ఒడిశా	1.25
రాజస్థాన్	1.20
కేరళ	0.62
ఆంధ్రప్రదేశ్	0.52
తెలంగాణ	0.47

ఆ రాష్ట్రాలకు నిధుల వరద

గ్రాంట్ ఇన్ ఎయిడ్ విషయంలో తెలంగాణపై వివక్ష చూపుతున్న కేంద్రం.. బీజేపీ పాలిత రాష్ట్రాలకు మాత్రం బడ్జెట్ పద్దుతో సంబంధం లేకుండా గ్రాంట్ విడుదల చేస్తున్నది. ప్రధానమంత్రి మోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌కు నవంబర్ నాటికే అంచనాల్లో 102% గ్రాంట్ ఇచ్చింది. బీజేపీ అధికారంలో ఉన్న హర్యానాకు 59.57%, త్రిపురకు 45.12%, మధ్యప్రదేశ్‌కు 44.10%, ఉత్తరాఖండ్‌కు 39.23%, ఛత్తీస్‌గఢ్‌కు 33.46%, రాజస్థాన్‌కు 28.74%, ఉత్తరప్రదేశ్‌కు 26.06%, మహారాష్ట్రకు 19.59% గ్రాంట్‌ను విడుదల చేసింది. తెలంగాణకు మాత్రం గ్రాంట్ ఇన్ ఎయిడ్‌ను 11%తో సరిపెట్టింది. కేంద్ర పన్ను రాబడిలోనూ తెలంగాణకు న్యాయంగా రావాల్సిన వాటా దక్కడంలేదు. ఎన్డీయేపాలిత బీహార్ వివిధ పన్నుల ద్వారా కేంద్రానికి రూపాయి ఇస్తున్నదనుకొంటే, దానికి ప్రతిగా కేంద్రం.. ఆ రాష్ట్రానికి రూ.7.26 తిరిగి చెల్లిస్తున్నది. ఇదే సమయంలో అదే రూపాయి ఇస్తున్న తెలంగాణకు కేవలం 0.47 పైసలనే విదిలిస్తున్నది.

'పాఠం' సరికొత్తగా..

తరగతి గదిలో విద్యార్థికి పాఠ్యాంశంపై ఆసక్తి కలిగేలా, విద్యాబోధనలో మూస పద్ధతికి స్వస్తి పలికేందుకు కొత్త విధానానికి మనరాష్ట్రంలో శ్రీకారం చుట్టారు. ఐఐటీ గాంధీనగర్ సహకారంతో సీసీఎల్‌ను ప్రవేశపెట్టి పాఠాలను సరికొత్తగా బోధించే ప్రక్రియను ప్రారంభించారు.

- సర్కారు బడుల్లో వినూత్నంగా విద్యాబోధన
- ఐఐటీ గాంధీనగర్ సహకారంతో టీచర్లకు శిక్షణ
- పలు జిల్లాల్లో కొత్తతరహా బోధన ప్రారంభం
- రాష్ట్రంలో మాడల్ సైన్స్ సెంటర్ ఏర్పాటుకు ప్రయత్నాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ): మనకు టీచర్ నేర్పించినవాటిలో కొన్ని మాత్రమే గుర్తుంటాయి. మరికొన్నింటిని జీవితాంతం మరిచిపోలేం. ఆయా అంశాన్ని టీచర్ అద్భుతంగా చెప్పడమే ఇందుకు కారణం. ఇలాంటి విద్యాబోధనను మన టీచర్లు ఆకలింపు చేసుకునేందుకు విద్యాశాఖ ప్రయత్నాలు చేస్తున్నది. టీచర్లకు తర్ఫీదు నిస్తున్నది. ఫలితంగా కొన్ని పాఠశాలల్లో సరికొత్త విద్యాబోధన అందుబాటులోకి వచ్చింది. ఐఐటీ గాంధీనగర్ సహకారంతో విద్యార్థులకు సులభంగా, జీవితాంతం గుర్తుండేలా పాఠాలను వినూత్నంగా బోధించే ప్రయత్నం ప్రారంభమైంది. తాజాగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో రెండు రోజులపాటు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఫలితంగా టీచర్లు, విద్యార్థుల ద్వారా అబ్బురపరిచే అనేక కృత్యాలు ఆవిష్కృతమయ్యాయి.

కేసీఆర్ హయాంలోనే ఒప్పందం..

మూస పద్ధతిలో కొనసాగుతున్న విద్యాబోధనను మార్చి, విద్యార్థుల్లో అభ్యాసన ఆసక్తిని పెంపొందించేందుకు ప్రొఫెసర్ మనీశ్ జైన్ ఐఐటీ గాంధీనగర్‌లో సీసీఎల్(సెంటర్ ఫర్ క్రియేటివ్ లెర్నింగ్)ను ప్రారంభించారు. పిల్లలు ఆసక్తిగా తమంతట తాముగా నేర్చుకోవడం, బోధనలో ఆటబొమ్మలు రూపొందించేలా ఈ సంస్థ అనేక ప్రయోగాలు చేస్తున్నది. కేవలం విషయాన్ని పిల్లల బుర్రల్లో చొప్పించడం కంటే వారే సొంతంగా ఆడుతూ శోధిస్తూ నేర్చుకోవాలన్నది ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం. ఈ వినూత్న బోధన కోసం రాష్ట్ర విద్యాశాఖ, కేసీఆర్ సర్కారు హయాంలో ఐఐటీ గాంధీనగర్‌లోని సీసీఎల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందంలో భాగంగా ఐఐటీ గాంధీనగర్.. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కిట్, ఉన్నత పాఠశాలలకు గణితం, సైన్స్ కిట్‌లను అందజేస్తున్నది. దీంతోపాటు రాష్ట్రంలో మాడల్ సైన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా గత ఫిబ్రవరి, మార్చి నెలల్లో మన రాష్ట్రానికి చెందిన 300మంది టీచర్లకు ఐఐటీ గాంధీనగర్‌లో శిక్షణనిచ్చారు. వీరిలో 100మంది చొప్పున గణితం, ఫిజికల్ సైన్స్, మరో వంద మంది ప్రాథమిక పాఠశాలల్లో బోధించే టీచర్లున్నారు. శిక్షణ తర్వాత టీచర్లకు ఐఐటీ గాంధీనగర్ నిపుణులు మార్గదర్శనం చేస్తున్నారు. పలు రకాల బోధనోపకరణాలను సైతం రూపొందించారు.

వర్క్‌షాప్‌లో సరికొత్త కృత్యాలు

- ఒక ఏ4 సైజు పేపర్‌తో జాతీయ, సమరూపత మొదలగు గణిత భావనలను అత్యంత సులభంగా పరిచయం చేశారు.
- కూల్‌డ్రింక్ తాగే స్ట్రా, కాగితం, పీవీసీ పైపుతో ధ్వనిని సృష్టించారు.
- వాడేసిన కూల్‌డ్రింక్ ప్లాస్టిక్ బాటిల్‌తో 'పీడనం' పాఠ్యాంశాన్ని సులభంగా వివరించారు.
- దారాన్ని గుండ్రని కార్డ్‌బోర్డుపై ఆంగ్ల అక్షరమాలతో అల్లుతూ 'సిద్దిపేట' పేరును తయారుచేశారు.
- కొన్ని రకాల పుష్‌పిన్స్‌ను వాడి ఏపీజే అబ్దుల్ కలాం, విక్రమ్ సారాబాయి చిత్రపటాలను రూపొందించారు.
- బ్యాటరీ సెల్, స్టీఫీపిన్స్, కాపర్‌వైర్‌తో డీసీ మోటర్‌ను తయారుచేశారు.

గిరిజన గురుకులాల్లో అందని పోషకాహారం!

- పెరిగిన నిత్యావసరాల ధరలతో భోజనంలో తగ్గుతున్న నాణ్యత
- 25 శాతం మెస్‌చార్జీలు పెంచాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని గిరిజన గురుకుల విద్యార్థులకు పోషకాలతో కూడిన భోజనం అందించలేని పరిస్థితులు నెలకొన్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగడంతో నాణ్యమైన భోజనం పెట్టలేకపోతున్నట్టు ఉపాధ్యాయ సంఘాలు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నాయి. కేవలం రూ.36తోనే బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్‌తోపాటు రాత్రి డిన్నర్ అందించాల్సి ఉందని, పెరిగిన కూరగాయలు, నూనెల ధరలతోపాటు ఇతర వంట వస్తువుల ధరలకు ప్రస్తుతం చెల్లించే మెస్‌చార్జీలు ఏ మాత్రం సరిపోవడం లేదని పేర్కొంటున్నాయి.

ప్రస్తుత మెస్‌చార్జీలు ఇలా..

గిరిజన గురుకులాల్లో 5,6,7 తరగతుల విద్యార్థులకు రూ.31.6 మెస్‌చార్జీ చెల్లిస్తుండగా.. 8, 9,10 తరగతుల వారికి రూ.36.6, ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ.50 చెల్లిస్తున్నారు. ఈ ధరలు ప్రస్తుతం పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు ఏ మాత్రం సరిపోవడం లేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుత ధరల్లో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలంటే 25 శాతం మెస్‌చార్జీలు పెంచాల్సి ఉందని గురుకుల ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బీ సురేందర్‌రాథోడ్ పేర్కొంటున్నారు.

25 శాతం పెంచితే ఇలా..

5 నుంచి 7 తరగతుల వారికి 25 శాతం మెస్‌చార్జీలు పెంచితే రూ.39.50, 8 నుంచి 10 తరగతుల వారికి రూ.45.15, ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ.62.50 చెల్లించాల్సి ఉండగా.. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

'అగ్రికల్చర్' కళాశాలలో ప్రవేశాల గడువు పొడిగింపు

హైదరాబాద్, సెప్టెంబర్20 (నమస్తే తెలంగాణ): మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ మహిళా డిగ్రీ వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ హానర్స్ కోర్సు ఫస్టియర్ ప్రవేశాలకు విధించిన గడువును అక్టోబర్ 10 వరకు పొడిగించారు. ఎంజేపీ కార్యదర్శి బడుగు సైదులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఈఏపీసెట్-2024ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థినులు ఆన్‌లైన్ https://mjptbcwreis.telangana.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ర్యాంకు, రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపిక ఉంటుందని వెల్లడించారు. వివరాలకు 040-23328266 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

వైద్యుల 'రక్షణ' చట్టాలు అమలు కావట్లే!

- 30 శాతం మంది డాక్టర్లకు చట్టాలపై అవగాహన లేదు
- జాతీయస్థాయి సర్వేలో వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ): వైద్య సిబ్బంది రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన చట్టాలు అమలు కావడం లేదని వైద్యులు తేల్చి చెప్తున్నారు. అఖిల భారత ప్రభుత్వ వైద్య సంఘాల సమాఖ్య తరఫున హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ మాదల జాతీయ స్థాయిలో సర్వే నిర్వహించారు. ప్రస్తుతం ఆయన కేంద్ర ప్రభుత్వం నియమించిన 'రీవాపింగ్ వర్కింగ్ కండీషన్స్ ఆఫ్ హెల్త్ కేర్ పర్సనల్' సబ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. దేశంలో వైద్యులు, సిబ్బందిపై జరుగుతున్న దాడులు, వాటిని అరికట్టే చట్టాలపై అవగాహన, చట్టాలు అమలవుతున్న తీరుపై ఆయన తాజాగా దేశవ్యాప్త సర్వే నిర్వహించారు. ఫలితాలను గురువారం విడుదల చేశారు. ఇందులో 22 రాష్ట్రాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నట్టు ఆయన తెలిపారు. సర్వే ఫలితాలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు, సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన జాతీయ టాస్క్‌ఫోర్స్ కన్వీనర్‌కు అందించినట్లు పేర్కొన్నారు.

సర్వే ప్రకారం..

- 28.7% శాతం మంది వైద్యసిబ్బంది తమకు రక్షణ చట్టాలపై అవగాహన లేదని చెప్పారు.
- పురుషులతో పోల్చితే మహిళా వైద్యులు, సిబ్బందికి చట్టాలపై అవగాహన తక్కువగా ఉన్నట్టు సర్వేలో తేలింది. 33 శాతం మంది తమకు అవగాహన లేదని చెప్పారు.
- ఇక వైద్య విద్యార్థుల్లో 47 శాతం మందికి చట్టాలపై అవగాహన లేదట. దీనిని బట్టి వారికి మరింత అవగాహన కల్పించాల్సి ఉన్నదని తేలింది.
- చట్టాలు అమలవుతున్నాయని సర్వేలో పాల్గొన్నవారిలో కేవలం 7.4 శాతం మంది మాత్రమే చెప్పారు. మహిళా సిబ్బందిలో 1.63 శాతం మాత్రమే అమలవుతున్నాయని చెప్పడం గమనార్హం.
- తెలంగాణకు సంబంధించి 27.7 శాతం మంది తమకు చట్టాలపై అవగాహన లేదని చెప్పారు.6.8 శాతం మంది మాత్రమే చట్టాలు అమలవుతున్నాయని తెలిపారు.

సింగరేణి బోనస్ @ 796 కోట్లు

- ఒక్కో కార్మికుడికి రూ.1.90 లక్షల మేర బెనిఫిట్
- కాంట్రాక్ట్ కార్మికులకు 5 వేల చొప్పున లబ్ధి
- 4,701 కోట్ల లాభం.. 2,412 కోట్లలో 33% బోనస్
- సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ): దసరాకు ముందే సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఎట్టకేలకు సంస్థ లాభాలను తేల్చి, 33 శాతం బోనస్‌ను ప్రకటించింది. శుక్రవారం సచివాలయంలో మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణి కార్మికులకు లాభాల బోనస్‌ను ప్రకటించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి లాభం రూ.4,701 కోట్లుగా ప్రకటించారు. దాంట్లో రూ.2,283 కోట్లను మినహాయించి, రూ.2,412 కోట్ల లోనే 33 శాతం లాభాల బోసన్‌ను ప్రకటించారు. రూ.2,289 కోట్లను సంస్థ వ్యాపార విస్తరణ ప్రణాళికల కోసం పక్కన పెట్టినట్టుగా ప్రకటించారు. 33 శాతం వాటా కింద రూ.796 కోట్లను లాభాల వాటాగా చెల్లిస్తామని వారు ప్రకటించారు. దీంతో ఒక్కో కార్మికుడికి రూ.1.90 లక్షలు, కాంట్రాక్ట్ కార్మికులకు 5 వేల చొప్పున బోనస్‌గా అందజేస్తామని చెప్పారు. నిరుడితో పోల్చితే ఈ ఏడాది రూ.20 వేలు అదనంగా అందిస్తున్నామని తెలిపారు. దీంతో 41,837 మంది రెగ్యులర్ కార్మికులు, 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు లబ్ధిచేకూరుతుందని వెల్లడించారు.

విస్తరణకు 2,283 కోట్లు

సింగరేణి సంస్థ ఆర్జించిన రూ.2,283 కోట్ల లాభాన్ని వ్యాపార విస్తరణ కోసం పెట్టుబడులుగా పెడుతున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్, జైపూర్‌లో 800 మెగావాట్ల మూడో యూనిట్, టీజీజెన్‌కో భాగస్వామ్యంతో 800 మెగావాట్ల ప్లాంట్, నైనీ బొగ్గు బ్లాక్ సమీపంలో పవర్‌ప్లాంట్‌ను నెలకొల్పుతున్నామని తెలిపారు. సింగరేణి పరిధిలో దవాఖానలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, క్యాథ్‌ల్యాబ్‌లు, క్యాంటీన్ల ఆధునీకీరణ, హైదరాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ దవాఖానను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వీకే, గోలేటి, నైనీ ఓపెన్ కాస్ట్‌లను ఈ ఏడాదే ప్రారంభిస్తామని ప్రకటించారు. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సింగరేణి సీఎండీ ఎన్ బలరాం సహా పలువురు ఎమ్మెల్యేలు, కార్మిక సంఘాల నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

తక్కువ వాటాపై నిరసన

- సగం లాభాల నుంచే వాటా దక్కడంపై రుసరుస
- పదేండ్లలో ఇదే అతి తక్కువ బోనస్ అని పెదవి విరుపు
- 2,289 కోట్లకు బోనస్‌ను ఎగ్గొట్టారని తీవ్ర అభ్యంతరం

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ)/గోదావరిఖని: సింగరేణి కార్మికులకు ప్రకటించిన లాభాల వాటాపై కార్మిక వర్గాల్లో నిరసన వ్యక్తమవుతున్నది. కార్మికులకు ఈ సారి ప్రకటించిన వాటా బూటకమని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. రికార్డు బొగ్గు ఉత్పత్తి సాధించడంతో రూ.4,071 కోట్ల నికర లాభాలు వచ్చినట్టు యాజమాన్యం పేర్కొన్నది. ఇందులో నుంచి సింగరేణి భవిష్యత్తు ప్రణాళిక కోసం 2,289 కోట్లను పక్కన బెట్టినట్టు సెలవిచ్చిందని, మిగతా రూ.2,412 కోట్ల లాభాల నుంచే కార్మికులకు 33 శాతం కింద రూ.796 కోట్లను బోనస్‌గా అందజేస్తామని ప్రకటించడంతో కార్మిక వర్గాల్లో నిరసన వ్యక్తమవుతున్నది. సంస్థ యాజమాన్యం పక్కన పెట్టిన 2,289 కోట్లకు 33 శాతం వాటాలు ఎగ్గొడుతున్నదని నేతలు ఆరోపిస్తున్నారు. గత పదేండ్లలో నికర లాభాల్లో కార్మికుల బోనస్‌ను పరిశీలిస్తే ఈసారే అతి తక్కువ బోనస్ వచ్చిందని వారు తేల్చి చెప్తున్నారు. 2022-23లో 32 శాతం బోనస్ అంటే రూ.2,222 కోట్లకు రూ.711 కోట్లను సంస్థ ఉద్యోగులకు బోనస్‌గా అందజేసింది. ఇప్పుడు 50 శాతం లాభాలను పక్కనబెట్టి, మిగతా 50 శాతానికే బోనస్‌ను ప్రకటించింది. దీంతో కార్మికులకు తీవ్రంగా నష్టం జరిగింది.

ఒక్కో కార్మికుడికి 2 లక్షలకు పైగా వచ్చేది!

తాజాగా ప్రకటించింది 33 శాతం కాదని, 16.93 శాతమే అవుతుందని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. లాభాలేమో రూ.4,701 కోట్లు చూపించి, కేవలం రూ.2,412 కోట్లలో 33 శాతం బోనస్‌ను ప్రకటించారని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. మిగతా రూ.2,289 కోట్లకు బోనస్‌ను ఎగ్గొట్టారని ఆరోపిస్తున్నాయి. గతంలో ఇలా ఎప్పుడు జరగలేదని, ఇదేం బోనస్ అని ప్రశ్నిస్తున్నాయి. వాస్తవంగా 4,701 కోట్ల లాభాలకు 33 శాతం బోనస్ ప్రకటించి ఉంటే బోనస్‌గా దాదాపు 1,400 కోట్లకు పైగా కార్మికులకు దక్కేదని, ఒక్కో కార్మికుడికి రెండు లక్షలకు పైగా బోనస్ రూపంలో వచ్చేదంటున్నాయి. అంటే 50 శాతం గండికొట్టి గొప్పగా ప్రచారం చేసుకోవడంపై ఆయా సంఘాలు గుర్రుగా ఉన్నాయి.

కార్మికులను మోసగించిన యాజమాన్యం: టీబీజీకేఎస్ అధ్యక్షుడు రాజిరెడ్డి

సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.4,701 కోట్ల వాస్తవ లాభాలు ఆర్జించినా, రూ.2,412 కోట్లకు పరిమితం చేయడం కార్మికులను మోసం చేయడమేనని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి విమర్శించారు. లాభాల నుంచి సింగరేణి అభివృద్ధి పేరుతో పక్కనపెట్టడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. ఆల్‌టైం రికార్డు ఉత్పత్తిని సాధించినా గతం కంటే ఒక్కో కార్మికుడికి అదనంగా ఇచ్చేది రూ.20 వేలేనా? అని తెలిపారు. ఈ అంశాలపై టీబీజీకేఎస్ అధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ప్రకటించారు. కార్మికులకు ప్రకటించిన వాటా బూటకమని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి.

సందేహాల దరఖాస్తు..!

- అక్టోబర్ 2 నుంచి కొత్త రేషన్‌కార్డులక